మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025



## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354



బుధవారం 10-12-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 217 రూ॥ 6.00




# ఏటా "40 వేల కోట్లు" మాయం?










చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


ఎక్స్‌క్లూసివ్ exclusive

- సివిల్ సప్లై శాఖలో మూడవ కంటికి తెలియని "వేలకోట్ల" కుంభకోణం?
- "మంత్రి" కే కాదు "కమీష్ నర్" కి కూడా తెలియని వ్యవ్వారం?
- "మంత్రిగారు" తక్షణమే "సిబిఐ ఎంక్వైరీ" తోపాటు "స్పెషల్ ఆడిట్" జరిపించాలి

## ట్రాన్స్పోర్ట్ ట్రక్ షీట్లు...సివిల్ సప్లైకి తూట్లు?

## ట్రాన్స్పోర్ట్ ట్రక్ షీట్లు కట్.. "వేలకోట్లు" ఫట్!



## లారీలు లేని, రాని లెక్కలు రాసేయ్ కాంట్రాక్టర్ లకు పంచెయ్?

- కమీషన్లే కోట్లు వస్తున్నపుడు అధికారులకు జీతాలేంత?
- 80 శాతం వడ్లు ట్రాక్టర్ల ద్వారానే ట్రాన్స్పోర్ట్ జరుగుతాయి?
- ఏటా "40వేలకోట్ల" కు పైగా ప్రభుత్వ సొమ్ము మాయం?
- ఇదంతా కంటికి కనిపించని అవినీతి బాగోతం?

- సివిల్ సప్లై శాఖలో మూడవ కంటికి తెలియని "వేలకోట్ల" కుంభకోణం?
- అవినీతికి పాల్పడ్డ అధికారులను, కాంట్రాక్టర్లను కటకటాల పాలు చేసి అవినీతి సొమ్ము కక్కించాలి.
- ట్రాన్స్పోర్ట్ ట్రక్ షీట్లు కట్ చెయ్ వేలకోట్లు దోచేయ్?
- కాంట్రాక్టర్ల తో చేతులు కలిపేయ్ "ట్రాన్స్పోర్ట్ ట్రక్ షీట్లు" కట్ చెయ్?
- కమీషన్ పట్టేయ్... కోట్లు వెనకేయ్?
- సివిల్ సప్లై అధికారుల అవినీతికి రాచ మార్గం.
- మూడో కంటికి తెలియని అతిపెద్ద కుంభకోణం?
- జీవిత కాల సంపాదన ఏడాది లో సంపాదిస్తున్న అధికారులు?
- కాంట్రాక్టర్ లకు కోట్లు దోచిపెడుతున్నారు?
- లారీలు వచ్చింది లేదు.. వడ్లు లోడ్ చేసింది లేదు?
- లారీల ద్వారానే ట్రాన్స్పోర్ట్ అయినట్లు "ట్రక్ షీట్లు" కట్ చేస్తారు?
- దొంగలు దొంగలు కోట్లు పంచుకుంటారు?
- తెలంగాణా మొత్తం మీద "ట్రక్ షీట్ల" కుంభకోణం?
- ఇదంతా కంటికి కనిపించని అవినీతి బాగోతం?
- ఒక్క క్వింటాల్ కు 40 రూపాయలు రైతుకు "ట్రాన్స్పోట్" ఖర్చు ఇవ్వాలి?
- ఏ ఒక్క రైతుకు "ట్రాన్స్పోర్ట్" ఖర్చు ఇవ్వరు?
- "ట్రాన్స్పోర్ట్ ట్రక్ షీట్లు" మాత్రం అధికారులు కట్ చేస్తారు?కాంట్రాక్టర్లకు చెల్లిస్తుంటారు?
- అధికారులు, కాంట్రాకర్లు పంచుకతింటున్నారు?
- ప్రభుత్వం స్పందించి ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాలి?
- ఇంత కాలం దోచుకుతిన్నది కక్కించాలి?


పూర్తివార్త 12 పేజీలో


## హనుమకొండ జిల్లాలో " ట్రాన్స్పోర్ట్ ట్రక్ షీట్ల" యవ్వారం

### త్వరలో మీ "నేటిధాత్రి"లో ఎపిసోడ్-2




- లారీల్లో ఉన్నది ఆ రోజు వడ్లే కాదు? ఆరోజు ఆ లారీలు హనుమకొండ జిల్లాలోనే లేవు?
- "ట్రాన్స్పోర్ట్ ట్రక్ సీట్లు" మాత్రం ఆ లారీల నెంబర్లతో రెడీ చేసిన అవినీతి అధికారులు?

## "నేటిధాత్రి" ఇన్వెస్టిగేషన్లో "ట్రాన్స్పోర్ట్ ట్రక్ సీట్ల" కుంభకోణంపై నమ్మలేని నిజాలు!

VASAVI GROUP
You dream. We deliver.

నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక

## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354

బుధవారం 10-12-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 217 రూ॥ 6.00

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

VASAVI GROUP
You dream. We deliver.

నిష్పక్షపాత వార్తల నిలయం
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం
నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక

న్యాయవాదులకు ఆహ్వానం
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.
ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.
"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354

బుధవారం 10-12-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 217 రూ॥ 6.00

## గ్లోబల్ సమ్మిట్.. పలు కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్

# వరుస సమావేశాలు







**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కొనసాగుతోంది. తెలంగాణలో పెట్టుబడులకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో తెలంగాణలో పెట్టుబడులకు పలు కంపెనీలు ఎంవోయూలు కుదర్చుకుంటున్నాయి. సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్.. ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి.
తాజ్ జీవీకే మేనేజింగ్ డైరెక్టర్ శాలిని భూపాల్, సుమధుర గ్రూప్ ప్రతినిధులు.. ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి ప్రభుత్వంతో ఎంవోయూ కుద్చుకున్నారు. వీరితో పాటు అరబిందో, భారత్ బయో టెక్, హెటెరో, ఎంఎస్ఎన్ ఫార్మా ప్రతినిధులు కూడా సీఎంను కలిసి ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నారు. అంతేకాకుండా.. వింటేజ్ కాఫీ హౌస్, కేజే ఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ప్రతినిధులు, బయోలాజికల్స్ ఈ, విజ్జి ఇంక్ (యుఎస్ఏ) , గ్రాన్యూల్స్ ఫార్మా ప్రతినిధులు, ఫిజిక్స్ వాలా ప్రతినిధులు వరుసగా సీఎంతో సమావేశమయ్యారు. ఈ సంస్థలు కాంగ్రెస్ సర్కార్‌తో ఎంవోయూ చేసుకున్నాయి. అలాగే సీఎం రేవంత్‌ను ప్రెస్టీజ్ గ్రూప్ సీఈఓ స్వరూప్ అనివేశ్, అనలాగ్ ఏ ఐ



ఓటూడ్లోజ్ ప్రతినిధులు, డ్రీమ్ వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ ప్రతినిధులు, సెంబ్ కార్ప్ (సింగపూర్) ప్రతినిధులు, తల్వాన్ గ్రూప్ ప్రతినిధులు కలిశారు.
అలాగే.. గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రితో గోద్రేజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ పిరోజ్షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరణపై సీఎంతో పిరోజ్షా గోద్రెజ్ చర్చించారు. మిల్క్, ఎఫ్ఎమ్‌సీజీ, రియల్ ఎస్టేట్, ఆయిల్ పామ్ విభాగాల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారు. అటు సీఎంను బయోవరం ఫార్మా గ్రూప్ చైర్మన్ వరప్రసాద్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు కలిశారు. ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఫార్మా/ లైఫ్ సైన్సెస్ రంగంలో కంపెనీ విస్తరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎమ్ఎస్ఎన్ గ్రూప్ ఎంవోయూ కుదుర్చుకుంది.
కాగా.. రెండో రోజు గ్లోబల్ సమ్మిట్ ఉదయం 10 గంటలకు మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయమే గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్‌గా ఆవిష్కరించారు. ఆరు జిల్లాలు మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో దాదాపు రూ.6 కోట్లతో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. అవే విగ్రహాలను అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రభుత్వం జీవో తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఈరోజు అధికారికంగా అన్ని జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలను సీఎం రేవంత్ వర్చువల్‌గా ఆవిష్కరించారు.













### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖులు సమావేశం

స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని టాలీవుడ్ ప్రముఖలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారికి సీఎం వివరించారు. 24 క్రాఫ్ట్స్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వారికి సీఎం రేవంత్ సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ వివరించారు. సీఎం రేవంత్‌తో సమావేశమైన వారిలో చిరంజీవి, అజయ్ దేవగన్ అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమలతోపాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.



### నన్ను కూర్చోబెట్టేది ఎవరు?



- మా వల్లే వందేమాతరానికి అన్యాయం
- కాంగ్రెస్‌వి బుజ్జగింపు రాజకీయాలు
- ప్రతిపక్షాలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్
- లోక్‌సభలో సహనం కోల్పోయిన రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
లోక్‌సభలో 'వందేమాతరం' గీతంపై జరిగిన చర్చ తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. చర్చ

04 లో

### నాటికి నెంబర్ వన్ కు ఇండియా, ఇండియన్స్ : సీఎం చంద్రబాబు



అమరావతి,నేటిధాత్రి:
వాజ్ పేయి స్ఫూర్తిని యువతలో నింపేలా 'అటల్ సందేశ్... మోదీ సుపరిపాలన' యాత్ర తలపెట్టిన

05 లో

### ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

- ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మను కోరిన లోకేష్
- విజయవంతంగా సాగుతున్న లోకేష్ పర్యటన



అమరావతి, నేటిధాత్రి:
మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల

04 లో

### శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం

ఏఐ ఆధారిత ఐసీసీసీ కేంద్రం ఏర్పాటు



అమరావతి, నేటిధాత్రి:
శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు

04 లో

### తెలంగాణలో చలి పంజా..

- గణనీయంగా పెరిగిన చలి తీవ్రత
- సాధారణంకంటే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు



రణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు సాధా

05 లో

### స్కూళ్లకు 6 రోజుల సెలవు




ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల కారణంగా

05 లో

# ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

●ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మను కోరిన లోకేష్ ●విజయవంతంగా సాగుతున్న లోకేష్ పర్యటన




అమరావతి, నేటిధాత్రి:
మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్.. ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ స్యాస్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో ఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 500ం సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు. అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిరీ?త సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్నర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెమీకండక్టర్లు, ఏఐ, రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి డీప్ టెక్ రంగాలు, సాస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి ఎంటర్ ప్రైజింగ్ సాఫ్ట్ వేర్, గ్లోబల్ మార్కెట్‌లను అనుసంధానించే స్టార్టప్‌లలో పెట్టుబడులకు తాము ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అరుణ్ కుమార్ వెల్లడించారు.

# శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం

ఏఐ ఆధారిత ఐసీసీసీ కేంద్రం ఏర్పాటు



బెస్తవారిపేట, నేటిధాత్రి:
ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బెస్తవారిపేట మండలం పెంచికలపాడు వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక లారీ డ్రైవర్ క్యాబిన్‌లోనే చిక్కుకుపోయి మంటల్లో కాలి సజీవ దహనమయ్యారు. వివరాల్లోకి వెళ్తే, అనంతపురం నుంచి టమాటా లోడ్‌తో రాజమండ్రికి వెళ్తున్న లారీ పెంచికలపాడు వద్దకు రాగానే టైరు ఒక్కసారిగా పేలిపోయింది. దీనితో లారీ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు టమాటా లారీ బోల్తా పడగా, ఆయిల్ ట్యాంకర్ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ పైడికొండల దుర్గారావు (40) క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయాడు. ఆ వెంటనే లారీలో మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. దీంతో అతను అక్కడికక్కడే సజీవ దహనమయ్యాడు. మృతుడిని పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి వాసిగా గుర్తించారు. విశాఖ సమీపంలోని పరవాడ నుంచి చమురు లోడ్ చేసుకుని తాడిపత్రిలోని ఒక సిమెంట్ పరిశ్రమకు వెళ్తుండగా ఈ విషాదం జరిగింది. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేణుకా చౌదరి శునకం వివాదంపై బీజేపీ సీరియస్

## రాజ్యసభ చైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజ



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిపై వచ్చిన హక్కుల ఉల్లంఘన నోటీసును రాజ్యసభ చైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. పార్లమెంట్ ప్రాంగణంలోకి శునకాన్ని తీసుకువచ్చి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసుపై విచారణ జరపాలని కమిటీని ఆదేశించారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున రేణుకా చౌదరి తన వాహనంలో ఓ శునకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె ప్రవర్తన సభా హక్కులను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ బీజేపీ సభ్యులు బ్రిజ్ లాల్, ఇందు బాలగోస్వామి రాజ్యసభ చైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేశారు. ఈ నోటీసును పరిశీలించిన చైర్మన్, తదుపరి విచారణ నిమిత్తం హక్కుల కమిటీకి (ప్రివిలేజ్ కమిటీ) పంపారు. ఈ కమిటీ రేణుకా చౌదరి వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, తన సిఫారసులతో కూడిన నివేదికను చైర్మన్‌కు సమర్పించనుంది. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ఈ వివాదంలో తదుపరి చర్యలు ఉండే అవకాశం ఉంది.

# లారీలు ఢీకొని డ్రైవర్ సజీవ దహనం

ప్రకాశం జిల్లా బెస్తవారిపేట వద్ద ఘటన



బెస్తవారిపేట, నేటిధాత్రి:
ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బెస్తవారిపేట మండలం పెంచికలపాడు వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక లారీ డ్రైవర్ క్యాబిన్‌లోనే చిక్కుకుపోయి మంటల్లో కాలి సజీవ దహనమయ్యారు. వివరాల్లోకి వెళ్తే, అనంతపురం నుంచి టమాటా లోడ్‌తో రాజమండ్రికి వెళ్తున్న లారీ పెంచికలపాడు వద్దకు రాగానే టైరు ఒక్కసారిగా పేలిపోయింది. దీనితో లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు టమాటా లారీ బోల్తా పడగా, ఆయిల్ ట్యాంకర్ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ పైడికొండల దుర్గారావు (40) క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయాడు. ఆ వెంటనే లారీలో మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. దీంతో అతను అక్కడికక్కడే సజీవ దహనమయ్యాడు. మృతుడిని పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి వాసిగా గుర్తించారు. విశాఖ సమీపంలోని పరవాడ నుంచి చమురు లోడ్ చేసుకుని తాడిపత్రిలోని ఒక సిమెంట్ పరిశ్రమకు వెళ్తుండగా ఈ విషాదం జరిగింది. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాశ్మీర్‌లో చైనా జాతీయుడి అరెస్ట్..



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
వీసా నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా కశ్మీర్, లడఖ్ లలోని అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించిన చైనా జాతీయుడిని శ్రీనగర్‌లో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని ఏమైనా లీక్ చేశాడా? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాల్లోకి వెళితే, హూ కాంగ్‌తాయ్ (29) అనే చైనా పౌరుడు నవంబర్ 19న టూరిస్ట్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. నిబంధనల ప్రకారం వారణాసి, ఆగ్రా, జైపూర్, గయ వంటి కొన్ని బౌద్ధ క్షేత్రాలను మాత్రమే అతను సందర్శించాలి. కానీ అతడు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో నమోదు చేసుకోకుండానే లడఖ్‌లోని లేహ్, జన్స్కర్‌తో పాటు కశ్మీర్ లోయలోని పలు వ్యూహాత్మక ప్రాంతాల్లో పర్యటించాడు. జన్స్కర్‌లో మూడు రోజుల పాటు ఉండి, స్థానిక బౌద్ధారామాలతో పాటు వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించాడు. దక్షిణ కశ్మీర్‌లోని ఆర్మీ విక్టర్ ఫోర్స్ హెడ్ క్వార్టర్స్‌కు సమీపంలో ఉన్న అవంతిపుర బౌద్ధ శిథిలాలతో పాటు హజ్రత్‌బల్ దర్గా, శంకరాచార్య హిల్, దాల్ సరస్సు వంటి ప్రాంతాల్లో అతడి కదలికలు అనుమానాలకు తావిచ్చాయి. భారత్‌కు వచ్చిన వెంటనే బహిరంగ మార్కెట్‌లో ఒక ఇండియన్ సిమ్ కార్డును కూడా సంపాదించడం గమనార్హం. అతడి ఫోన్‌లోని బ్రౌజింగ్ హిస్టరీలో సీఆర్పీఎఫ్ మోహరింపు, ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాల గురించి వెతికినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో తాను అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో ఫిజిక్స్ చదివానని, గత తొమ్మిదేళ్లుగా అక్కడే ఉంటున్నానని హూ కాంగ్‌తాయ్ తెలిపాడు. తనకు ప్రయాణాలంటే ఇష్టమని, వీసా నిబంధనల ఉల్లంఘన గురించి తనకు తెలియదని చెబుతున్నాడు. అతడిని ప్రస్తుతం శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని బుద్గాం జిల్లా హుమ్హామా పోలీస్ పోస్టులో విచారిస్తున్నారు. అతడి పర్యటన వెనుక అసలు ఉద్దేశాన్ని రాబట్టేందుకు భద్రతా ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయి.

# సాంబారు పాత్రలో పడి బాలుడి దుర్మరణం

పెద్దపల్లి జిల్లా గురుకులంలో ఘటన



హైదరాబాద్, నేటిధాత్రి:
నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తూ వేడి సాంబారు పాత్రలో పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. తెల్లారితే బాబు పుట్టిన రోజు వేడుక జరుపుకోవాల్సిన తరుణంలో కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు శోక సంద్రంలో మునిగిపోయారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు, బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా కోటపల్లికి చెందిన మొగిలి మధుకర్ మల్లాపూర్ గురుకుల హాస్టల్ లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి హాస్టల్ లోని సిబ్బంది కోసం కేటాయించిన క్వార్టర్స్ లో ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం హాస్టల్ లో విద్యార్థుల కోసం మధుకర్ సాంబారు సిద్ధం చేశాడు. మిగతా వంటకాలు సిద్ధం చేస్తుండగా మధుకర్ కొడుకు మోక్షిత్ (4) అక్కడే ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ మోక్షిత్ సాంబారు పాత్రలో పడిపోయాడు. సాంబార్ వేడిగా ఉండడంతో మోక్షిత్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మోక్షిత్ ను కరీంనగర్ ఆసుపత్రికి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ బాలుడు చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. సోమవారం మోక్షిత్ బర్త్ డే కావడంతో ఆదివారం సాయంత్రం ధర్మారం వెళ్లాలని మధుకర్ భావించాడు. వంట పనులు త్వరగా పూర్తిచేసుకుని కొడుకు పుట్టిన రోజు కోసం కొత్త దుస్తులు, కేకు, ఇతర సామాగ్రి తీసుకురావాలని అనుకున్నాడు. ఇంతలోనే ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పుట్టిన రోజున ఆనందోత్సాహాలతో గడపాల్సిన ఇంటికి బాలుడు విగతజీవిగా రావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

●ఓటమి భయంతో ఘాతుకం

●సంగారెడ్డి జిల్లాలో ఘటన



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఒత్తిడితో కూడిన వాతావరణంలో సాగుతోంది. ఈ క్రమంలో పలుచోట్ల విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో ముగ్గురు అభ్యర్థులు మృతి చెందగా, సిద్దిపేట జిల్లాలో ఓ అభ్యర్థిపై కేసు నమోదైంది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సీహెచ్ రాజు (36) ఆత్మహత్య చేసుకున్నారు. ఎన్నికల్లో ఓడిపోతాననే ఆందోళనతో, నమ్మినవాళ్లే ప్రచారానికి రావడం లేదన్న మనోవేదనతో ఆయన చెట్టుకు ఉరేసుకుని మరణించారు. ఆదివారం రాత్రి తోటి అయ్యప్ప స్వాములతో తన ఆవేదన పంచుకోగా, వారు ధైర్యం చెప్పినప్పటికీ సోమవారం ఉదయం ఆయన విగతజీవిగా కనిపించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మంచర్లగూడలో 8వ వార్డుకు పోటీ చేస్తున్న పల్లె లత (42) ప్రచారం నిర్వహిస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిపోయారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు. అలాగే, సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలో 8వ వార్డు అభ్యర్థి కొత్తొల్ల పద్మారావు (50) ఆదివారం రాత్రి ప్రచారం ముగించుకుని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణంతో ఆ వార్డులో పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య రెండుకు చేరిందని, ఎన్నికలకు ఎలాంటి ఆటంకం లేదని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వంగపల్లిలో సర్పంచ్ అభ్యర్థి చల్ల కమలాకర్ రెడ్డి బాండ్ పేపర్‌పై హామీలు ఇస్తూ ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# నన్ను కూర్చోబెట్టేది ఎవరు?

●మా వల్లే వందేమాతరానికి అన్యాయం

●కాంగ్రెస్‌వి బుజ్జగింపు రాజకీయాలు

●ప్రతిపక్షాలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్

●లోక్‌సభలో సహనం కోల్పోయిన రక్షణ మంత్రి



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
లోక్‌సభలో 'వందేమాతరం' గీతంపై జరిగిన చర్చ తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. చర్చ సందర్భంగా తన ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులు పదేపదే అడ్డుతగలడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నన్ను కూర్చోబెట్టేది ఎవరు? ఎవరు కూర్చోబెడతారు?" అంటూ వారిపై విరుచుకుపడ్డారు. "ఏం మాట్లాడుతున్నారు మీరు... కూర్చోండి!" అని గట్టిగా హెచ్చరించారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని సభ్యులను శాంతపరచాల్సి వచ్చింది. సోమవారం లోక్‌సభలో 'వందేమాతరం' అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన బుజ్జగింపు రాజకీయాల కోసం జాతీయ గీతమైన 'వందేమాతరం'ను ముక్కలు చేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుంచే ఈ అన్యాయం మొదలైందని విమర్శించారు. వందేమాతరం గీతానికి జరిగిన అన్యాయం కేవలం ఒక పాటకు మాత్రమే కాదని, యావత్ స్వతంత్ర భారత ప్రజలకు జరిగిందని ఆయన అన్నారు. అంతకుముందు, ప్రధాని నరేంద్ర మోదీ ఈ చర్చను ప్రారంభిస్తూ వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం చారిత్రాత్మకమని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. వందేమాతరం వందేళ్లు పూర్తి చేసుకున్న సమయంలో కాంగ్రెస్ దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అణచివేసిందని విమర్శించారు. ఈ చర్చపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా స్పందించారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చిందని, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నమే ఇదని ఆరోపించారు. నెహ్రూను విమర్శించడానికి సమయం కేటాయించడం మానేసి, ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలని ఆమె సూచించారు.

# సిద్ధరామయ్య పూర్తికాలం సీఎం..!!

యతీంద్ర వ్యాఖ్యలపై వివాదాస్పద వ్యాఖ్యలు

బెంగుళూరు, నేటిధాత్రి:
కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్ర చేసిన వ్యాఖ్యలు, వాటిపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించిన తీరు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే... ముఖ్యమంత్రి మార్పు ఉండదని, సిద్ధరామయ్య పూర్తికాలం పదవిలో కొనసాగుతారని, డీకే శివకుమార్ డిమాండ్‌ను అధిష్టానం తోసిపుచ్చిందని యతీంద్ర సోమవారం వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ఈ రోజు బెంగళూరులో మీడియా ప్రశ్నించగా.. డీకే శివకుమార్ కేవలం "చాలా సంతోషం. అంతా మంచే జరగాలి, రాష్ట్రానికి మంచి జరగాలి" అని క్లుప్తంగా బదులిచ్చారు. ఆ తర్వాత, శీతాకాల సమావేశాల కోసం బెళగావి విమానాశ్రయానికి చేరుకున్న డీకే శివకుమార్‌కు మద్దతుదారులు "డీకే నెక్స్ట్ సీఎం" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మరోవైపు డీకే సన్నిహితురాలైన మంత్రి లక్ష్మీ హెబ్బాల్కర్ సోదరుడు, ఎమ్మెల్సీ చన్నరాజ్ హట్టిహోళి.. తన సోషల్ మీడియా ఖాతాలో డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రి అని సంబోధిస్తూ పోస్ట్ చేయడం కలకలం రేపింది. యతీంద్ర వ్యాఖ్యలు అనవసరమని చన్నరాజ్ అభిప్రాయపడ్డారు. సీఎం పదవిపై అధిష్టానం సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని చెప్పినప్పుడు, అంతవరకూ వేచి చూడాలని సూచించారు. ఈ పరిణామాలపై రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి స్పందిస్తూ, పార్టీలో ఎలాంటి గందరగోళం లేదని, అధిష్టానం నిర్ణయమే అంతిమమని స్పష్టం చేశారు. అయితే, నేతలు బహిరంగ ప్రకటనలు చేసేటప్పుడు బాధ్యతాయుతంగా ఉండాలని హితవు పలికారు. మొత్తం మీద నేతలు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. సీఎం కుర్చీ చుట్టూ ఇరు వర్గాల మద్దతుదారుల వ్యాఖ్యలు, నినాదాలు కర్ణాటక కాంగ్రెస్‌లో అంతర్గత పోరును మరోసారి బహిర్గతం చేశాయి.

# సౌదీలో మద్యం అమ్మకాలపై నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో మరో కీలక నిర?యం తీసుకుంది. దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు 'ప్రీమియం రెసిడెన్సీ' హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోంది. రియాద్‌ను అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సడలింపులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా సౌదీలో మహిళల డ్రైవింగ్‌పై నిషేధం ఎత్తివేయడం, సినిమా థియేటర్లు, వినోద కార్యక్రమాలకు అనుమతివ్వడం వంటి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రియాద్‌తో పాటు దేశంలోని మరో రెండు నగరాల్లో కూడా కొత్త మద్యం దుకాణాలను ఏర్పాటు చేయబోతున్నట్లు సమాచారం.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు



హైదరాబాద్, నేటిధాత్రి:
మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు మెయిల్ వచ్చింది. బాంబు పేలకూడదంటే మిలియన్ డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మెయిల్‌తో అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు.. ఐసోలేషన్ బే దగ్గర ఫ్లైట్‌ని ఉంచి పూర్తి స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఆ అనుమానాస్పద మెయిల్ న్యూయార్క్ నుంచి వచ్చినట్టు నిర్ధారించారు. ఎలాంటి ముప్పు లేదని సెక్యూరిటీ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ ఏడాదిలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి 20కిపైగా బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. 5 ఘటనల్లో నిందితుల గుర్తించారు. మిగతా కేసుల్లో విచారణ కొనసాగుతోంది.

# కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్తాడు

మైనంపల్లి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, నేటిధాత్రి:
మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు. మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో కోల్పోయిన ఇంకా అధికారంలోనే ఉన్నట్టు ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. పది సంవత్సరాల్లో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ సోషల్‌మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం, ఈ కారు, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆరోపించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మీడియా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లాలో 240 గ్రామ పంచాయతీలు ఉంటే 15 మంది ఏకగ్రీవమయ్యారన్నారు. స్థానిక సంస్థల్లో 80శాతం స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

# తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఎమ్మెల్యే హుమాయున్ కబీర్ తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలవడం ఇదేం కొత్త కాదు. మొన్నటికి మొన్న.. తృణమూల్ కాంగ్రెస్ ముస్లిం ఓటు బ్యాంకు ముగిసిపోతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'పిక్చర్ అభి బాకీ హై' అంటూ కామెంట్లు చేయడం వివాదాస్పదంగా మారింది. హుమాయున్ కబీర్ నుంచి బాబ్రీ మసీదు ప్రకటన వెలువడిన వెంటనే పార్టీ నుంచి ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్టు టీఎంసీ ఓ ప్రకటన జారీ చేసింది. దీంతో డిసెంబర్ 22న కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కబీర్ వెల్లడించారు. ఈ రాజకీయ పరిణామాల నడుమ తాజాగా కబీర్ బాబ్రీ మసీదు వ్యాఖ్యలు మరోసారి దుమారం రేపాయి. బాబ్రీ మసీదు విరాళాలకు సంబంధించి నిధులు ఒక్క రోజులోనే హుమాయున్ ఇంట్లో పేరుకుపోయినట్లు తెలుపుతున్నట్లు ఉన్న ఓ వీడియోని హుమాయున్ కబీర్ తన ఫేస్‌బుక్ ఖాతా నుంచి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మొత్తం 11 ట్రంక్‌ల విరాళాలు సేకరించినట్లు హుమాయున్ కబీర్ ఈ సందర్భంగా తెలిపారు. కోడ్ ద్వారా అతని బ్యాంకు ఖాతాలో రూ.9.3 మిలియన్లు జమ చేసినట్లు.. అందుకోసం డబ్బును లెక్కించడానికి ముప్పై మందిని నియమించడానికి లెక్కింపు యంత్రాన్ని కూడా ఆ వీడియోలో చూపించారు. బీజేపీ నుంచి వచ్చిన నిధులతోనే తాను ఈ మసీదును నిర్మిస్తున్నానని అందరూ మాట్లాడుతున్నారని, అది అబద్ధం అని నిరూపించడానికే తన ఈ ప్రత్యక్ష వీడియో నిదర్శనమని హుమాయున్ చెప్పడం గమనార్హం. డబ్బు లెక్కింపు ప్రక్రియ సీసీటీవీ పర్యవేక్షణలో జరుగుతుందని, తన బాబ్రీ మసీదును విరాళంగా వచ్చిన డబ్బుతోనే నిర్మిస్తామని హుమాయున్ కబీర్ వెల్లడించారు.

# సేవే నా లక్ష్యం



**▶▶అందరి సహకారంతో ముందుకు**

**▶▶కాంగ్రెస్ అభ్యర్థి వేణుగోపాల్ రెడ్డి**

**జహీరాబాద్, నేటిధాత్రి:**

రాష్ట్ర వైద్య-ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో, గ్రామస్తులందరినీ కలుపుకొని సేవే లక్ష్యంగా ముందుకు వెళ్తానని ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.గ్రామాభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలతో పని చేస్తూ ముందుకు సాగుతున్నానని చెప్పారు. సీసీ రోడ్లు, మంచినీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేయడంతో పాటు, వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గ్రామ అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున, ప్రభుత్వం పెద్దల సహకారంతో మరిన్ని పథకాలు, నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు.గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడతానని, సేవ చేసే అవకాశం మరోసారి ఇవ్వాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు చల్లా



**నడికూడ, నేటిధాత్రి:**

అమలుకు సాధ్యం కాని హామీల్చిన కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మరోసారి మోసపోయి గోస పడవద్దని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పెంద్యాల మహేందర్ రెడ్డి తరపున గ్రామంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పల్లెల ప్రగతి కోసం నిస్వార్థంగా పనిచేసేదెవరో ఆలోచించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు.పంచాయతీ ఎన్నికలున్నాయని గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారని, కానీ,పట్టణాల్లో ఎన్నికలు లేవని మహిళలు ఇవ్వలేదన్నారు.ఓట్ల కోసమే చీరలను అందించిన విషయాన్ని మహిళలు గ్రహించాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలను ఆదర్శంగా నిలిపారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ సాధారణ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో 420 మోసపూరిత హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని అన్నారు. కేసీఆర్ 14ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పదేళ్ల తన పాలనలో ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లారని గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి,షాదీముబారక్, దళితబంధు,రైతుబంధు, రైతుబీమా,కేసీఆర్ కిట్ వంటి ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజల మన్ననలు పొందారన్నారు. సబ్బండవర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషిచేసిన మహనీయుడిని కాదనుకొని ఓ మాయలోడిని తీసుకొచ్చి సీటులో కూర్చోబెట్టారని అన్నారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయి లేదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు,రైతులకు ఎలాంటి మేలు జరగలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పెంద్యాల మహేందర్ రెడ్డి మరియు వారి వార్డుల అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం లేకుండా ఎన్నో చేశా..



**▶▶అధికారం ఇస్తే ఎన్నో చేస్తా..**

**▶▶ఒక్కసారి అవకాశం ఇవ్వండి!**

**▶▶మెట్టు లక్ష్మి సిద్ధరాములు**

**నిజాంపేట, నేటిధాత్రి:**

అధికారం లేకుండానే గ్రామానికి ఎంతో సేవ చేశానాన్నీ అధికారం ఇస్తే మరెంతో సేవ చేస్తానని సర్పంచ్ అభ్యర్థి మెట్టు లక్ష్మి సిద్ధిరాములు తెలిపారు. నస్కల్ లో ఇంటి ఇంటి ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు.. నస్కల్ గ్రామ అభివృద్ధికి దోహదపడుతానని, తనకు చేయూతగా ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని నిరుపేద ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. ప్రజల్లో మమేకమై.. ఇంటిలో ఒక సభ్యుడిగా పనిచేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి బ్యాటు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు మాట్లాడారు. సోనియా గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు .తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేని నాయకురాలు సోనియా గాంధీ అని సుదీర్ఘకాలం తెలంగాణ ఉద్యమానికి న్యాయం చేయాలనే ఆకాంక్షతో ఆమె తీసుకున్న నిర్ణయం తో ఫలితాలను ఇప్పుడు రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు. సోనియా గాంధీ ప్రస్తావన లేకుండా తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడలేమని అన్నారు. రాజకీయంగా ఎంత నష్టం జరిగినా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ఏకైక లక్ష్యంతో ఆమె తెలంగాణ ఏర్పాటుకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని అన్నారు. 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓట్ చోరీ పై సంతకాల సేకరణ నిర్వహించినట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ఓటు చోరీ చేస్తుందని రాహుల్ గాంధీ ఆధారంతో నిరూపించారని అన్నారు. ఓట్ల దొంగతనాన్ని ప్రతి ఒక్కరు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం కళ, శ్యామ్ గౌడ్, పలిగిరి కనకరాజు, యాకుబ్ అలీ,పుల్లూరి కళ్యాణ్, సురేష్,గోపతి బానేష్, బత్తుల వేణు,రామకృష్ణ,రామ్ సాయి, మల్లేష్,సరేష్, బత్తుల శ్రీను,మహిళా నాయకురాళ్లు పుష్ప,దీప, శారదా, రాజేశ్వరి, సృజన తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్,గంగారాజు.

**▶▶తిప్పపూర్ బస్టాండ్ వద్ద హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిన వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన అక్కడే విధులు నిర్వహిస్తున్న గంగారాజు,శ్రీనివాస్.**

**▶▶కానిస్టేబుల్స్ శ్రీనివాస్, గంగారాజు ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

**వేములవాడ, నేటిధాత్రి:**



ఈరోజు ఉదయం నాంపెల్లి గ్రామానికి చెందిన రమేష్ , వయస్సు 49 అనే వ్యక్తి తిప్పపూర్ బస్టాండ్ వద్ద హార్ట్ ఎటాక్ తో కుప్పకూలగా అక్కడే విధులలో ఉన్న కానిస్టేబుల్స్ శ్రీనివాస్, గంగారాజు వెంటనే స్పందించి సీపీఆర్ చేసి వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో రమేష్ ప్రాణాలతో బయటపడ్డారు.సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్స్ శ్రీనివాస్,గంగారాజు లను నెటిజన్లు అభినందిస్తున్నారు.హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీపీఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది.

# ఈదులపల్లి గ్రామ ఇండిపెండెంట్ అభ్యర్థి మునిరా బేగం సుల్తాన్ సలావుద్దీన్

**జహీరాబాద్, నేటిధాత్రి:**



ఈదులపల్లి గ్రామంలో ప్రజలు నాకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే కుల మాతలకు అతీతంగా పాలన అందిస్తానని, అభివృద్ధి తమ అభిమతం అని, కొందరు స్వార్థం కోసం అవకాశావద రాజకీయాలు చేస్తున్నారని ఈదులపల్లి గ్రామ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి మునిరా బేగం సుల్తాన్ సలావుద్దీన్ అన్నారు. మంగళవారం నాడు ఝరాసంగం మండలంలోని ఈదులపల్లి ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మునిరా బేగం సుల్తాన్ సలావుద్దీన్ ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామ ప్రజలు నాకు అధికారం కట్టబెడితే గ్రామంలో పేదరికం లేకుండా చేయడమే నా లక్ష్యం అన్నారు. గ్రామ అభివృద్ధికి గతంలో అందరి సహకారంతో తోడ్పాటు అందించానని, తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే రాబోయే రోజుల్లో గ్రామాన్ని పట్టణన్ని తలపించేలా అభివృద్ధి చేసి చూపిస్తానని, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో ఈదులపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో నిలబెడతామాని, గ్రామంలో ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్దిదారులకు అందించే బాధ్యత తమదే అని,కావున గ్రామ ప్రజలు కులమతలకు అతీతంగా తమకు ఓటు వేసి గెలిపించి గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నన్ను గెలిపించండి ఊరికి సేవ చేస్తా

**నడికూడ, నేటిధాత్రి:**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నడికూడ మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వంగ మల్లికార్జున్ కి మద్దతుగా మరియు వార్డ్ మెంబెర్స్ మోత్కూరి లక్ష్మీ రమేష్,వంగ శరణ్య మల్లికార్జున్,కోట తిరుపతి, ఎరుకల రాజారెడ్డి,మందోటి విజయేందర్,చేకిలె జమున రవీందర్ లకు మద్దతుగా గ్రామంలో ఇంటింటికి విస్తృత ప్రచారంలో బీజేపీ శ్రేణులతో కలిసి బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,56వ డివిజన్ అధ్యక్షులు మహేందర్ పటేల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధి కేవలం కేంద్ర నిధుల ద్వారానే సాధ్యమని అందుకే బిజెపి బలపరిచిన అభ్యర్థి వంగ మల్లికార్జున్ బ్యాట్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెంతల జగన్, ఎరుకల శ్రీనివాస్,ఆకుల రాజు,మందుటి మహేందర్, కోట మల్లయ్య,కోట రవి, శంకర్ లింగం,బిక్షపతి,అంజి, ఆకుల నవీన్,ఎల్లస్వామి, గౌనె రాకేష్,గౌనె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు.

**జహీరాబాద్, నేటిధాత్రి:**



జహీరాబాద్,తెలంగాణ ఏర్పాటులో చారిత్రాత్మక పాత్ర పోషించిన సీనియర్ ఎఐసిసి నాయకురాలు సోనియా గాంధీ జయంతి సందర్భంగా, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆమె జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా, పార్టీ నాయకులు దేశం తెలంగాణ కోసం సోనియా గాంధీ చేసిన సేవలకు సేవలందించారనరు కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించారు.తెలంగాణ ప్రజల మనోభావాలను మరియు యువత త్యాగాలను అర్థం చేసుకున్న సోనియా గాంధీ, రాష్ట్ర ఏర్పాటు నిర్ణయంలో ముఖ్యమైన పాత్ర పోషించారని, ఇది ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో అన్నారు.పెద్ద సంఖ్యలో నాయకులు మరియు కార్యకర్తల భాగస్వామ్యం కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేక మంది నాయకులు, సీనియర్ కార్యకర్తలు మరియు యువ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు మరియు సోనియా గాంధీ ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

**▶▶నృత్యాలతో అలరించిన టీజీఎంఎస్ విద్యార్థులు**

**మంచిర్యాల, నేటిధాత్రి:**



మంచిర్యాల కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని డీసీపీ భాస్కర్ తో కలసి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆవిష్కరించారు.మంగళవారం ఉదయం 10 గంటలకు నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయ భవనంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేశారు.మంచిర్యాల రాజీవ్ నగర్ లోని టీజీఎంఎస్ పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో వీక్షకులను అలరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రజాపాలన -ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.రాష్ట్రవ్యాప్తంగా 27 జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.మంచిర్యాల కలెక్టరేట్ లోని తెలంగాణ తల్లి విగ్రహం ఆకుపచ్చ చీర,సాంప్రదాయ ఆభరణాలతో రూపొందించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఝరాసంగం ఇంటింటి ప్రచారంలో బ్రాహ్మరథం పట్టిన ప్రజలు

**▶▶బిఆర్ఎస్ లో చేరిన బుడుగా జంగం రాష్ట్ర కార్యదర్శి గోపాల్**

**జహీరాబాద్, నేటిధాత్రి:**



జహీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఝరాసంగం గ్రామ నివాసి మాణిక్ రావు ఇంటింటి ప్రచారంలో బ్రాహ్మరథం పట్టిన ప్రజలు ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాయికోటి వినోద బాలరాజ్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ లో చేరిన బుడుగా జంగం రాష్ట్ర కార్యదర్శి గోపాల్ భారీ సంఖ్యలో తమ కార్యకర్తలతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు,ప్రజలు బ్రాహ్మరథం పట్టారు.ఎక్కడ చూసినా ప్రజలు గెలుపు పక్క అని అంటున్నారు. చదువుకున్న విద్యావంతురాలు ఝరాసంగం సర్పంచ్ గా గెలుపుంచుకుంటాం అన్నారు.,మహిళలు పెద్దలు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ లోపాల్గొన్న టీఎన్జీవో నాయకులు

**మంచిర్యాల, నేటిధాత్రి:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమీకృత జిల్లా కార్యాలయలలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచిర్యాల జిల్లా ఐడిఓసి లో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో పాటు డీసీపీ భాస్కర్,అడిషనల్ కలెక్టర్ (రెవేన్యూ) పి.చంద్రయ్య పాల్గొని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేశారు.తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం లో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి,రామ్ కుమార్,కార్యవర్గ సభ్యులు కుమార్,గంగారం,తదితరులు పాల్గొన్నారు.అనంతరం మంచిర్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలనలో ప్రభుత్వం తెచ్చే ప్రతి పథకం ప్రజలకు చేరవేయడానికి నిరంతరం టీఎన్జీవో ఉద్యోగులు ముందు ఉంటారని తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా తెలంగాణలోని ప్రతి నాన్ గెజిటెడ్ ఉద్యోగి,టీఎన్జీవో యూనియన్ నిరంతరం కష్టపడి తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలలో పద్మశాలి బీసీ బిడ్డల గెలుపుకు కృషి

**మంచిర్యాల, నేటిధాత్రి:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్స్ గా, సర్పంచులు గా పోటీ చేస్తున్న పద్మశాలి బీసీ బిడ్డలని భారీ మెజార్టీతో గెలిపించాలని పద్మశాలి సంఘం అధ్యక్షుడు గజ్జల వెంకటయ్య కోరారు.అదేవిధంగా రాష్ట్రం లోని పద్మశాలి బీసీ వర్గాలు కృషి చేసి అత్యధిక స్థానాలు గెలిపించి మన బీసీల సత్తా రాష్ట్ర వ్యాప్తంగా చాటాలని తెలిపారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ,వివిధ బీసీ సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకుడు,తెలంగాణ ఉద్యమకారుడు,పద్మశాలి సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ.. గ్రామాల్లో ఆధిపత్య కులాలకు అడ్డుకట్ట వేయాలంటే బీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికలే పునాది రాళ్లుగా భావించి మన ఐక్యత మన ఆత్మ గౌరవం తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల్లో మన ఓటు మన పద్మశాలి బీసీల నాయకులకే వెయ్యాలన్నారు.ఓటు మనదే అధికారం కూడా మనదే కావాలి.మన పద్మశాలి,బీసీ నాయకులను గెలిపించుకునే బాధ్యత కూడా మనదే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య ,పద్మశాలి సంఘం,బీసీ సంఘాల నాయకులు ఏ.రాజేశం, సిహెచ్.రామస్వామి,జే. నారాయణ,రాందాస్,అశోక్ వేముల,డి.లక్ష్మీనారాయణ, సత్యనారాయణ,బొద్దున బాపురావు,బాపు,పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**▶▶మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి**

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**



రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమడుగు గ్రామంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో సీఐ శశిధర్ రెడ్డి, మందమర్రి , కాసిపేట, దేవాపూర్ ఎస్సైలు, ఏఎస్సైలు, పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం, నగదు, ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చలి మొదలైంది.. గరం కోట్లు ఇవ్వరా

**▸▸సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి గుల్ల బాలాజీ**




**శ్రీరాంపూర్, నేటిధాత్రి:**

సింగరేణిలో ప్రతి సంవత్సరం ఇవ్వవలసిన వాన,గరం కోట్లు ఈసారి కూడా తీవ్రమైన ఆలస్యానికి గురవడం, యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి గుల్ల బాలాజీ మంగళవారం ప్రకటనలో విమర్శించారు. చలికాలం ప్రారంభమై ఇన్ని రోజులు గడిచిన ఇప్పటికీ కోట్లు పంపిణీ చేయకపోవడం, అలాగే గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు ఇప్పించకపోవడంలో వారి వైఫల్యాలు స్పష్టమవుతున్నాయని అన్నారు.తీవ్ర చలిలో పనిచేసే ప్రదేశాలను దృష్టిలో ఉంచుకోవాలని,గరం కోట్లు అత్యవసరమని సంస్థ వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కార్మికుల సెల్ ఫోన్లు,వస్తువులు,హెల్మెట్ లు భద్రపరుచుకోవడానికి అన్ని గనుల మీద లాకర్లను ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా తెలిపారు.

# వంటగ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం, భారీ నష్టం

**జహీరాబాద్, నేటిధాత్రి:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం అల్గోల్లో చాకలి పద్మ ఇంట్లో వంట చేస్తుండగా వంటగ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ నుంచి గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. దీంతో రేకుల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని ఫ్రిడ్జ్, బీరువాలోని దుస్తులు, నగదు, బంగారు ఆభరణాలు కాలిపోయాయి. స్థానికులు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది చేరుకునేలోపే ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలిసింది.




# సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు - విజయానికి మెట్టు

**▸▸గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సింక్రొనీ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెడ్ ప్రవేష్ శర్మ**



**పఠాన్‌చేరు, నేటిధాత్రి:**

విద్యార్థులకు అభిరుచి ఉన్న ఒక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడం వల్ల కొత్త వాటికి అనుగుణంగా సులువుగా మారవచ్చని, త్వరగా నేర్చుకోవచ్చని సింక్రొనీలో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెచ్ ప్రవేష్ శర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం విద్యార్థులతో 'వైర్ లెస్ నెట్ వర్కులలో భద్రతా సవాళ్లు, సాంకేతికతలు' అనే అంశంపై ఆయన తన అనుభవాలను పంచుకున్నారు.విద్యార్థి జీవితం నుంచి అనుభవజ్ఞుడైన వృత్తినిపుణుడిగా తన ప్రయాణం యొక్క స్ఫూర్తిదాయకమైన కథనంతో ప్రారంభించి, విద్యార్థులను ప్రశ్నలు అడమని ప్రోత్సహించడమే గాక, చురుకుగా ఉండడం, స్పష్టత కోసం వారిని ప్రేరేపించారు. అభివృద్ధి, రూపకల్పన, విస్తరణ వరకు – సాంకేతికత యొక్క మొత్తం జీవితచక్రంలో భద్రత యొక్క ప్రాముఖ్యతను శర్మ నొక్కి చెప్పారు.సైబర్ భద్రత వేగంగా విస్తరిస్తోందని, ప్రభుత్వ రంగంతో పాటు మంచి కెరీర్ అవకాశాలు, అధిక వేతనంతో కూడిన మంచి డిమాండ్ ఉన్న రంగమని ప్రవేష్ శర్మ తెలియజేశారు. విద్యార్థులు ఇష్టంతో నేర్చుకోవాలని, విస్తృతంగా అధ్యయనం చేయాలని, ఈ రంగంలో రాణించాలనే ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.డేటా సైన్స్, కృత్రిమ మేధస్సులతో సంభవిస్తున్న ప్రధాన మార్పును శర్మ అంచనా వేస్తూ, అభివృద్ధి చెందుతున్న ఐటీ ల్యాండ్ స్కేప్ పై లోతైన అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాలను నిరంతరం నేర్చుకోవడం, కొన్నింటిని వదిలేయడం కూడా అవశ్యమన్నారు. సంచార్ సాథీ యాప్ పై ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన డిజిటల్ భద్రతా చర్యలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రవేష్ శర్మ వివరించారు. డిజిటల్ సాంకేతికతపై అంతగా అవగాహన లేని సామాన్య ప్రజలను సైబర్ బెదిరింపులకు గురిచేస్తున్నట్టు ఆయన గుర్తించారు. సైబర్ భద్రతా సంఘటనలు, సైబర్ దాడులను నివారించడంలో ముందస్తుగా గుర్తించడం చాలా కీలకమని ఆయన స్పష్టీకరించారు.గీతం అక్రిడిటేషన్, ర్యాంకింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. మంజునాథాచారి అతిథిని విద్యార్థులకు పరిచయం చేయగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ జానీ బాషా వందన సమర్పణ చేశారు. ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ చెన్నుపాటి సుమంత్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 'విజయ దివస్' వేడుకలు




**▸▸బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు**

**▸▸బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి**

**పఠాన్‌చేరు, నేటిధాత్రి:**

తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో మైలురాయిగా నిలిచిన 2009 డిసెంబర్ 9 సందర్భాన్ని పురస్కరించుకొని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 'విజయ దివస్'ను భారీ స్థాయిలో నిర్వహించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి శ్రీ హరీష్ రావు పిలుపు మేరకు పటాన్‌చెరు నియోజకవర్గంలో కూడా ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి , కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి మాదిరి ప్రిథ్వీరాజ్ గారు స్థానిక ఐ.బి బంగ్లా ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం చేసి రాష్ట్ర సాధనలో తెలంగాణ తల్లి పాత్రకు ఘన నివాళి అర్పించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు అర్పించి వందనాలు సమర్పించారు. తరువాత పటాన్‌చెరులోని ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర సాధన ప్రజల ఆకాంక్ష. 2009 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ప్రకటించడం తెలంగాణ చరిత్రను మార్చిన రోజు. ఆ రోజును గుర్తుచేసే 'విజయ దివస్' కార్యక్రమం ప్రతి తెలంగాణ వ్యక్తికి గర్వకారణం. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల



త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం కలిసి ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ , తెల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి , మాజీ కార్పొరేటర్ తొంటే అంజయ్య , శ్రీధర్ చారి , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు మరియు MPR యువసేన సభ్యులు పాల్గొన్నారు. ప్రజలు, యువత భారీగా హాజరై 'జై తెలంగాణ' నినాదాలతో కార్యక్రమాన్ని సందడిగా మార్చారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలలో జ్యోతి భీమ్ భరత్

**▸▸గాంధీ భవన్ లో టీ. పి. సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ అధ్యక్షతన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**

**▸▸పాల్గొన్న రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్**

**చేవెళ్ల, నేటిధాత్రి:**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా జన్మదినవేడుకలు మంగళవారం గాంధీ భవన్ లో టీ. పి. సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావుతోపాటు పార్టీ జిల్లా అధ్యక్షులు,నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీంభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజకీయాల్లో ఆమె పేరు శక్తివంతమైన మహిళా నాయకత్వం, పట్టుదల మరియు సమర్థవంతమైన వ్యూహాలతో గుర్తించబడిందని కొనియాడారు. భర్త రాజీవ్ గాంధీ(రాజీవ్ గాంధీ) మృతి తరువాత, భారత రాజకీయాల్లో పురుష ఆధిపత్యం ఉన్న వాతావరణంలో పార్టీ నాయకత్వాన్ని అతి సంక్లిష్టమైన పరిస్థితులలో కూడా పార్టీని నిలబెట్టిన గొప్ప నాయకురాలు అని, 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్వదినం, రాష్ట్రమిచ్చిన సోనియమ్మ జన్మ దినం అన్నారు.దేశ రాజకీయాల్లో ఆమె ప్రభావం సుదీర్ఘకాలం కొనసాగుతోంది, మరియు ఆమె నిర్ణయాలు ఇప్పటికీ చర్చనీయాంశాలు. ఈ సాధనలు ఆమెను భారతీయ రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిపాయి. ముఖ్యంగా, 2009 డిసెంబర్ 9న, సోనియా గాంధీ తెలంగాణ ప్రజల చిరస్థాయిగా ఉన్న రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను నెరవేర్చేలా ప్రకటన చేశారు. ఈ నిర్ణయం తెలంగాణ ఉద్యమానికి చిరస్థాయి గుర్తింపు, మరియు దక్షిణ భారత రాజకీయాల్లో ఒక మలుపు తిరిగింది. ఆమె ఈ ప్రకటన ద్వారా ప్రాంతీయ ఆకాంక్షలను గౌరవించడం, జాతీయ ఐక్యతను కాపాడుకోవడం రెండింటినీ సమతుల్యం చేశారు. ఈ సంఘటన ఆమె రాజకీయ దూరదృష్టిని, సామాజిక న్యాయానికి ఆమె కట్టుబాటును చాటింది, మరియు ఇప్పటికీ తెలంగాణ ప్రజలలో గౌరవాన్ని పొందుతోందని అన్నారు.

# రెచ్చగొట్టే పోస్టు పెడితే కఠిన చర్యలు

**▸▸ఎస్సై క్రాంతి కుమార్ పటేల్**



**జహీరాబాద్, నేటిధాత్రి:**

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకో పడతాయని ఝరాసంగం ఎస్సై క్రాంతి కుమార్ పటేల్ హెచ్చరించారు ఈ సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 నేపథ్యంలో.... రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీలు, ఆరు ఆమ్లెట్ విలేజ్ పరిధిలోని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, యువత ఈ విషయాన్ని గమనించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు .ఝరాసంగం పోలీస్ స్టేషన్ పరిధిలో. అన్ని గ్రామాల వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, ఎక్స్ లలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టవద్దని సూచించారు. రాజకీయపరమైన వ్యాఖ్యలు చేసిన కించపరిచేలా మాట్లాడిన రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీసు ల కి సహకరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఎస్సై క్రాంతి కుమార్ పటేల్ ప్రజలను కోరారు,

# రేపటి నుంచి జనవాణి పునఃప్రారంభం

**తిరుపతి, నేటిధాత్రి:**



ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పునఃప్రారంభించనున్నారు. గురువారం ఉదయం తన కార్యాలయంలో ప్రజల నుంచి సమస్యల అర్జీలను ఎమ్మెల్యే నేరుగా స్వీకరించనున్నారు. మధ్యాహ్నం వరకు అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించనున్నారు. జనవాణి లో వివిధ శాఖల అధికారులు పాల్గొననున్నారు.జనసేన నాయకులు తమ తమ డివిజన్ లలో ప్రజల సమస్యలు తెలుసుకుని జనవాణి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు.

# గణపురం పంచాయతీ ఎన్నికల ప్రచార జోరు

**▸▸కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం**

**▸▸గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం**

**▸▸భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్**

**గణపురం, నేటిధాత్రి:**



గణపురంమండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా మంగళవారం రోజున గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి గ్రామ ప్రజలను కలిసి కాంగ్రెస్ అభ్యర్థి కట్కూరి రాధిక శ్రీనివాసుల బ్యాట్ గుర్తు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ గడపగడపకు వెళ్తూ బ్యాలెట్ నమూనాను చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ.అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థులను ఓటేసి గెలిపిస్తే గ్రామాలలో మరింత అభివృద్ధి పనులు జరుగుతాయాని అయన హామీ ఇచ్చారు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, ఉచిత కరెంట్, దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ధాన్యానికి మద్దతు ధర, బోనస్ అందిస్తూ వడ్ల కటింగ్ లేకుండా చేయడం జరిగింది అని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్లో రాణించిన బాలునికి అభినందనలు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**



తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి సాయిని. అతని కోచ్ కిషన్ nu మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం నేషనల్ వికెట్ టోర్నమెంట్లో నేషనల్ క్రికెట్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు ఇందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున సారంపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి అశ్విత సాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని క్రికెట్ స్టేడియంలో జరిగిన 69వ.అండర్.14వ క్రికెట్ టోర్నీ జరిగింది అందులో భాగంగాబ్యాటింగ్.బౌలింగ్లో విశేషంగా రాణించి జట్టును విజేతగా నిలవడం జరిగిందని. ఆటలలో దిట్టగారాణించిన అశ్వితసాయిని. కోచ్ కిషనును.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సన్మానించడం జరిగిందని అలాగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగి దేశానికి గర్వకారణంగా నిలవాలని సొంత గ్రామాన్ని కన్నవారి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని. చదువుతోపాటు ఆటపాటలు రాణించి అన్ని సందర్భంలో రానించి. పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



**▸▸ఎప్పుడు విరిగి పడుతుందో తెలియక భయపడుతున్న ప్రజలు**

**▸▸తమకేమీ సంబంధం లేదంటున్న విద్యుత్ శాఖ అధికారులు**

**▸▸చేతులెత్తేసిన ఏఈ, లైన్ మెన్**

**▸▸ఎవరికీ చెప్పుకోవాలో**

**▸▸తెలియక ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలు**

**▸▸మొదటి నుంచి విద్యుత్ ఏఈ తీరు వివాదస్పదమే...**

**పఠాన్‌చేరు, నేటిధాత్రి:**

అమీన్పూర్ మండలం పరిధిలోని సాయి భగవాన్ కాలనీ రోడ్ నెంబర్ 1 కిరాణా షాపును ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. వెంటనే తొలగించి కొత్త స్థంభం ఏర్పాటు చేయాలని కాలనీవాసులు స్థానిక విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం కనిపించడం లేదు. ప్రస్తుతం ఉన్న స్తంభం ఎప్పుడు విరిగి పడుతదో తెలియక అక్కడికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ ఏఈని ఎన్ని సార్లు అడిగిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. తనకు సంబంధం లేదు మీరు ఎవరికైనా చెప్పుకోండి లేదా లైన్మెన్ తో మాట్లాడుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆయన పనితీరుకు ఇదే నిదర్శనం అని స్థానికులు చర్చించుకుంటున్నారు. లైన్మెన్ అడగండి అని చెప్పడంతో అతనికి సమాచారం అందిస్తే నాకు సంబంధం లేదు పై అధికారులనే అడగండి అంటూ దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. వీరిద్దరి నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# అధిక ఖర్చులు చేయొద్దు..



**▸▸ఎన్నికలకు సహకరించాలి.**

**▸▸ఎన్నికల వ్యయ పరిశీలకులు**

**▸▸మహమ్మద్ జియావుద్దీన్**

**నిజాంపేట, నేటిధాత్రి:**

అధిక ఖర్చులు చేసి అప్పుల పాలు కావద్దని, ఎన్నికల నియమావళి లోపు మాత్రమే ఖర్చులు పెట్టాలని ఎన్నికల వ్యయధికారి మహమ్మద్ జీయావుద్దీన్ అభ్యర్థులకు సూచించారు. నిజాంపేట లోని రైతు వేదికలో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై అవగాహన కల్పించారు. అభ్యర్థులు ఖర్చులను రిజిస్టర్ లో నమోదు చేయ్యాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రజలతో ప్రేమపూర్వకంగా మొదలుతూ,ఎవరిని భయబ్రాంతు గురిచేయకుండా ప్రచారం చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండల తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజీరెడ్డి, నాయబ్ తహసిల్దార్ రమ్య శ్రీ తదితర అధికారులు ఉన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి




**▸▸ప్రలోభాలకు లొంగద్దు**

**నిజాంపేట, నేటిధాత్రి:**

ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ అన్నారు. నిజాంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఎఫ్ఎస్టీ బృందాల ఆధ్వర్యంలో పర్యటించి ఓటర్లకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా బెదిరింపులు, వివిధ ప్రలోభాలకు గురి చేస్తే సమాచారం అందించాలన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలన్నారు. 50 వేల కంటే ఎక్కువ డబ్బులతో రవాణా చేయవద్దన్నారు.

# నెక్కొండలో రాజకీయ సమీకరణాలకు కొత్త ఊపు

**▶▶కాంగ్రెస్ లో చేరిన ఉద్యమకారుడు బిక్షపతి, రగోతం రెడ్డి, పలువురు**



**నెక్కొండ, నేటిదాత్రి:**
నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎలక్ట్రిసిటీ ఉన్నతాధికారి చల్ల రఘోతం రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు బిక్షపతి గురువారం స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారి చేరికతో మండల కాంగ్రెస్ కి శక్తి మరింత బలపడిందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బీసీ వర్గాల రాజకీయ సాధికారతకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ స్థానాల్లో 42 శాతం బీసీలకు కేటాయిస్తామని ఇచ్చిన హామీకి అనుగుణంగా, నెక్కొండను జనరల్ సీటు నుంచి బీసీ అభ్యర్థికి టికెట్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నాం" అని తెలిపారు. నెక్కొండ సర్పంచ్ అభ్యర్థిగా పెండ్యాల హరిప్రసాద్‌ను పార్టీ ప్రకటించగా, ఆయన గెలుపునకు రఘోతం రెడ్డి, ఉద్యమకారుడు బిక్షపతి అనుచరులు పూర్వకంగా కట్టుబడి పనిచేస్తామని ఎమ్మెల్యే ముందు ప్రతిజ్ఞ చేశారు. రఘోతం రెడ్డి , బిక్షపతి కాంగ్రెస్‌లో చేరికతో స్థానిక రాజకీయాలకు కొత్త జోష్ వచ్చినట్లు నాయకులు, కార్యకర్తలు స్పందించారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, చల్ల శ్రీపాల్ రెడ్డి చల్ల పాపిరెడ్డి, మెరుగు విజయ్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు చల్ల నాగిరెడ్డి,ఈదునూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఏది శాశ్వతం కాదు ఒక మరణం తప్ప

**▶▶న్యాయ సహాయ,సామాజిక అవగాహన కేంద్రం-అడ్వకేట్ రాజలింగు మోతె**



**మంచిర్యాల,నేటిధాత్రి:**
జీవితం అనేది అనిశ్చితితో నిండిన ఒక అద్భుత ప్రయాణం.మనం చూసే ప్రపంచం,అనుభవించే సందర్భాలు,మనసులో కలిగే భావాలుఇవన్నీ కాలంతోపాటు మారుతూ ఉంటాయి.శాశ్వతమని అనిపించే అనేక విషయాలు కూడా క్రమంగా మన చేతుల్ని జారిపోతాయి.అందుకే "జీవితంలో ఏది శాశ్వతం కాదు ఒక మరణం తప్ప" అనే వాక్యం లోతైన సత్యాన్ని సూచిస్తుంది.

**▶▶జీవితంలోని తాత్కాలిక క్షణాలు...**మన జీవితంలో ప్రతిక్షణం మార్పుతో నిండి ఉంటుంది. ఈ రోజు మనస్సులో ఉన్న ఆనందం రేపటికి ఉండకపోవచ్చుబీఈ రోజు ఎదురైన కష్టం కూడా కొన్ని రోజుల తర్వాత జ్ఞాపకమై మిగిలిపోతుంది.పరిస్థితులు ఎలా ఉన్నా అవి శాశ్వతం కావు.జీవితం నిరంతర ప్రవాహం,ఆగని గమనం.

**▶▶సంబంధాలు,సంపద, విజయాలు ృ ఇవన్నీ తాత్కాలికమే....**మనిషిని బలపరచేది సంబంధాలు,ఆదరించేది ప్రేమ, ప్రోత్సహించేది విజయాలు. కానీ ఇవన్నీ కాలానుగుణంగా మారిపోతాయి.మనుషులు వస్తారు వెళ్తారు.సంపద, పదవులు,కీర్తి -ఇవి మన జీవితాన్ని అందంగా మార్చగలిగినా,శాశ్వతంగా మనతో ఉండవు.



**▶▶శాశ్వత సత్యం ృ మరణం....**ఈ ప్రపంచంలో తప్పించరాని ఏకైక సత్యం మరణం.అది మనందరినీ సమానంగా చూడే గొప్ప సమన్వయకారి.పుట్టిన ప్రతి మనిషి జీవితంలో చివరగా ఎదుర్కోవాల్సిన దారిలా అది నిలుస్తుంది. ధనం,బలం,శక్తిఏవి మరణాన్ని ఆపలేవు.అందుకే మరణమే మనిషి జీవితంలోని శాశ్వతమైన నిజం.

**▶▶మరణాన్ని తెలుసుకోవడం అంటే జీవితాన్ని అర్థం చేసుకోవడం**
మరణం అనివార్యం అని తెలుసుకున్నపుడు మనిషి మరింత వినయంతో నిండిపోతాడు.లోపల ఉన్న అహంకారం కరుగుతుంది. మనం ప్రేమకు,క్షమకు, మంచితనానికి విలువ ఇవ్వడం ప్రారంభిస్తాం.ప్రతి రోజు చివరి రోజు కావొచ్చనే భావన మనలో ఉన్న మంచిని వెలికి తీస్తుంది.జీవితం తాత్కాలికమని తెలుసుకోవడం,దానికి అర్థం పరచడమే.

**▶▶తాత్కాలికతే జీవితాన్ని అందంగా చేస్తుంది.....**సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు మారే రంగుల్లా మన జీవితం కూడా వరుస మార్పులతో నిండిపోయి ఉంటుంది. ఈ మార్పుల వల్లే జీవితం అందంగా ఉంటుంది. శాశ్వతం కానందునే ప్రతి క్షణం విలువగాను,ప్రత్యేకంగాను మారుతుంది. ముగింపు జీవితంలో ఏది శాశ్వతం కాదు ఒక మరణం తప్ప. ఈ సత్యం మనల్ని భయపెట్టడానికి కాదు,మన జీవితాన్ని ప్రేమించడానికి, మనసులో ఉన్న మంచిని వెలికి తీయడానికి, ప్రతిక్షణాన్ని అర్థవంతంగా మార్చడానికి గుర్తుచేస్తుంది. తాత్కాలికమైన ఈ జీవనయాత్రను మన మంచితనంతో అందంగా మార్చడం మనిషి చేతుల్లోనే ఉంది.

# తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి

**▶▶జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, నేటిధాత్రి:**
తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,ఇతర జిల్లా అధికారులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డకు ప్రత్యేకమైన స్థానం ఉంటుందని,మహిళను ఇంటి దేవతగా అభిమానిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో కుటుంబంలో కొడుకు, కూతుళ్లలో ఆడబిడ్డకు ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని,కుటుంబానికి యజమానిగా చేసి రేషన్ కార్డులు,గృహ జ్యోతి,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, ఈ సంస్కృతిని భావితరాలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు,స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్ల పంపిణీ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి మాటాడుతు 4 కోట్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీఅని ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి, విద్యార్థుల ఆత్మబలిదానాన్ని చూసి చలించిపోయినటువంటి తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగింది, కెసిఆర్ లాంటి నాయకుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాలేదు దొంగ దీక్షలు చేస్తూ ప్రజలను టిఆర్ఎస్ పార్టీని తప్పుదోవ పట్టించి విద్యార్థుల ఆత్మహత్యలకు కెసిఆర్ ఏ కారణము ఎలాంటి రాజకీయ లాభాపేక్ష లేకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఆనాటి యుపిఎ ప్రభుత్వ చైర్ పర్సన్ సోనియా గాంధి కీ తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిలకలరాయకోము రు, నర్సయ్య, అశోక్, శ్రీనివాస్ బుర్ర, తిరుపతి, అల్లకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ జ్యోతి పండాల్

**▶▶ఆధ్వర్యంలో కొన్ని పెయిడ్ యూట్యూబ్ చానల్స్ పైన ఫిర్యాదు చేసిన టీఆర్పీ పార్టీ నాయకులు.**



**జహీరాబాద్, నేటిధాత్రి:**
జహీరాబాద్ నియోజకవర్గంలో జహీరాబాద్ టౌన్ పరిధిలో కొన్ని యూట్యూబ్ చానల్స్ పైన టి ఆర్ పి పార్టీ నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది. యూట్యూబ్లో ఎవరు పడితే వాళ్ళు చానల్స్ ని పెట్టుకొని బీసీల కోసం ప్రాణ త్యాగం చేసిన సాయిశ్వర్ చారిని మరియు వారి కుటుంబాన్ని కించపరుస్తూ మాట్లాడడం అలాగే యూట్యూబ్ ఛానల్స్ లైక్స్ కోసము, సబ్స్క్రయిబర్స్ కోసం వ్యూస్ కోసము మల్లగన్న గారిని టార్గెట్ చేసి కించపరిచేలాగా మాట్లాడుతూ కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా మరియు ప్రేరేపించే విధంగా విమర్శలు చేయడం కారణంగా జహీరాబాద్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదంపల్లి మండల అధ్యక్షుడు శీను, ప్రధాన కార్యదర్శి లతీఫ్ మరియు జర్మన్ మండల అధ్యక్షుడు రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు ట్రాక్టర్ కింద పడి మృతి ట్రాక్టర్ డ్రైవర్ అరెస్ట్



**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలోలో అదృశ్యమైన ఐదేళ్ల బాలుడి ఘటన విషాదాంతమైంది. ఆదివారం సాయంత్రం అదృశ్యమైన బందెల రాకేశ్ (5) సంవత్సరాలు ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడని పోలీసులు మంగళవారం వెల్లడించారు. భయంతో మృతదేహాన్ని మట్టి డంపింగ్ ప్రదేశంలో దాచిన ట్రాక్టర్ డ్రైవర్ గంపల శంకర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఎస్సై అశోక్ కథనం ప్రకారం.. ధర్మారావుపేటకు చెందిన బందెల రాజు-రజిత చిన్న కుమారుడు రాకేశ్ ఇంటి వద్ద ఆడుకుంటుండగా, కోత పనులకు బయలుదేరిన గంపల శంకర్ అతన్ని మరో బాలుడితో పాటు ట్రాక్టర్‌పై ఎక్కించుకున్నాడు. ట్రాక్టర్ కదులుతుండగా రాకేశ్ ప్రమాదవశాత్తు చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిందన్న భయంతో శంకర్, బాలుడి మృతదేహాన్ని గన్నీ సంచీలో చుట్టి సమీపంలోని ఓసీ-3 గని మట్టి డంపింగ్ యార్డ్‌లో పడేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కాగా, రాకేశ్ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, గ్రామస్తులు శంకర్‌ను ప్రశ్నించగా అతని మాటల్లో పొంతనలేని సమాధానం రావడంతో వెంటనే రాకేశ్ తల్లిదండ్రులు గణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్సై అశోక్, డ్రైవర్ శంకర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా అతడు జరిగిన ప్రమాదాన్ని ఒప్పుకున్నాడు. శంకర్ చూపించిన ప్రదేశానికి సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, జేసీబీలతో మట్టిని తవ్వించి బాలుడి మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పంచనామా చేసి పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లు అవకతవకలపై విచారణ జరపాలి



**▶▶రైతుల ధాన్యం సేకరణలో నిలువు దోపిడీ చేస్తున్నమిల్లు వ్యాపారి-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**కరీంనగర్, నేటిధాత్రి:**
రైతుల నుంచి ధాన్యం సేకరణ విషయంలో జమ్మికుంటలోని సప్తగిరి మిల్లులో చేస్తున్న నిలువు దోపిడీ, అవకతవకలపై ఉన్నతస్థాయిలో విచారణ జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్లలో భాగంగా రైతుల ద్వారా ఐకెపి కేంద్రాల నుంచి సేకరించిన వడ్లను అలాట్ మెంట్ చేసిన జమ్మికుంట సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లులో దోపిడీకి పాల్పడుతూ సదరు మిల్లు వ్యాపారి లబ్ధిపొందుతున్నాడని ఆరోపించారు. వారికి కేటాయించిన ఐకెపి ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యంలో తేమ, తాలు, తప్ప వంటి లోటు పాట్లను ఆసరాగా చేసుకుంటూ రైతులను తీవ్రంగా దోపిడీ చేశారని పేర్కొన్నారు. సదరు సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లులో ఐకెపి కేటాయించిన ధాన్యానికి, మిల్లు ద్వారా చూపించిన ట్రక్ షీట్ లో భారీగా వ్యత్యాసం చూపిస్తూ రైతులను నిలువు దోపిడీ చేశారని తెలిపారు. ఒక్కో రైతుల నుంచి పది,ఇరవై, ముప్పై ఇలా క్వింటాళ్ల కొద్ది వ్యత్యాసం చూపించి సదరు మిల్లు వ్యాపారి భారీ దోపిడీకి పాల్పడ్డారని పేర్కొన్నారు. అటు ఐకెపి కేంద్రాల నిర్వాహకులను, ఇటు అధికారుల కనుసన్నల్లోనే దోపిడీ జరిగిందని బలమైన అనుమానం కలుగుతోందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, పెట్టుబడుల భారంతో చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకుందామన్నా రైతులకు కష్టాలు తప్పడం లేదన్నారు. ఐకెపి కేంద్రాల్లో వడ్లు ఆరబోసి తేమ శాతం వచ్చిన తర్వాత జరిగిన కొనుగోళ్ల అనంతరం మిల్లులకు చేరవేసేదాక రైతులకు తిప్పలు తప్పడం లేదన్నారు. రోజుల తరబడి ఆరబోసి వానదేవుడిని ప్రార్థించుకున్న పంట విక్రయించుకున్న తర్వాత రైతుకు కనీస మద్దతు ధర దక్కడం గగనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లుల వ్యాపారులు ప్రభుత్వాన్ని, అధికారులను శాసించే విధంగా వ్యవహరించినా చర్యలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. సదరు సప్తగిరి మిల్లు గతంలో వడ్లను మరాడించి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని సకాలంలో ఇవ్వకున్నా చర్యలు కానరాలేదని కోట్లాది రూపాయలలో బ్యాంకు గ్యారంటీలు చెల్లిస్తూ రైతులను నిలువు దోపిడీ దందా కొనసాగిస్తున్నారని అన్నారు. అందుకు కొంత మంది అధికారులు సైతం మద్దతిస్తున్నారని ఆరోపించారు. సదరు సప్తగిరి ఇండస్ట్రీస్ రైస్ మిల్లు వ్యాపారి ధాన్యం కేటాయింపుల విషయంలో అధికారులకు సరైన పూచీకత్తులు ఇవ్వకున్నా దందా యధేచ్ఛగా సాగించాడని, వందలాది మంది రైతుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో జరిగిన ఈ దోపిడీని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈవిషయమై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పంజాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈవిలేకరుల సమావేశంలో సిపిఐ జమ్మికుంట మండల కార్యదర్శి గజ్జి ఐలయ్య, వీణవంక మండల కార్యదర్శి రాంగోపాల్, సమ్మయ్య పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలి



**బాలానగర్, నేటిధాత్రి:**
మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై లెనిన్ మాట్లాడుతూ.. మండలంలోని 37 గ్రామపంచాయతీలో మూడో విడత ఎన్నికలు జరగనున్న సందర్భంగా.. డబ్బు మద్యం పంచితే కేసులు నమోదవుతాయని.. పట్టుబడిన అభ్యర్థి అనర్హతకు గురవుతారన్నారు. మరో అభ్యర్థి గెలిచినట్లు అధికారులు ప్రకటిస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రాజకీయ కక్షలు పెట్టుకోకుండా సోదరా భావంతో ఎన్నికల్లో ప్రచారం చేస్తూ.. పోలీసులకు సహకరించాలన్నారు. గొడవలకు దిగితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో అనిల్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# వీణవంక లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.



**వీణవంక, నేటిధాత్రి:**
4 కోట్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా వీణవంక మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి, విద్యార్థుల ఆత్మబలిదానాన్ని చూసి చలించిపోయినటువంటి తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగింది కెసిఆర్ లాంటి నాయకుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాలేదు దొంగ దీక్షలు చేస్తూ ప్రజలను టిఆర్ఎస్ పార్టీని తప్పుదోవ పట్టించి విద్యార్థుల ఆత్మహత్యలకు కెసిఆర్ ఏ కారణము ఎలాంటి రాజకీయ లాభాపేక్ష లేకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఆనాటి యుపిఎ ప్రభుత్వ చైర్ పర్సన్ సోనియా గాంధి తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘపాల్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్,మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్, ఎండీ రషీద్,మాజీ సర్పంచ్ లు మ్యాక వీరయ్య, చిన్నాల ఐలయ్య, నాయకులు ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, అడిగోప్పుల సంపత్, ఒరేం శ్రీనివాస్, బండారి లక్ష్మణ్,కట్కూరి ఉపేందర్ రెడ్డి,గాజుల శ్రీనివాస్, మోటం శ్రీనివాస్, ఎండీ రజాక్ అవాల రామకృష్ణ, ఒరేం అఖిల్ తదితరులు పాలుగోన్నారు.

# ఎన్నికల నిబంధనల ప్రకారం శాంతి భద్రతలను పాటించాలి



**▶▶హుజురాబాద్ ఏసిపి మాధవి**

**వీణవంక, నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని చల్లూరు,రెడ్డిపల్లి,వీణవంక గ్రామాల్లో సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు రూరల్ సీఐ లక్ష్మీనారాయణ,ఎస్సై ఆవుల తిరుపతి, ఫ్లాగ్ మార్చ్ నిర్వహించగా హుజురాబాద్ ఏసీపీ మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు వారు మాట్లాడుతూ... ఓటర్లు ఉదయం 7:00 గంటల నుండి 1:00 గంట వరకు ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపాదందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు మద్యం, నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నిబంధన ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో నమ్మకం పెంపొందించడంతో పాటు, శాంతి%-%భద్రతలను పాటించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పోలీస్ జమ్మికుంట టౌన్ సీఐ రామకృష్ణా గౌడ్,హుజురాబాద్ టౌన్ సీఐ కరుణాకర్, హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ , ఎస్సైలు కేశవపట్నం శేఖర్ రెడ్డి, సైదాపూర్ తిరుపతి,ఇల్లందుకుంట క్రాంతి, జమ్మికుంట నాగరాజు లు 60 మంది సిబ్బంది,17 సాట్ సిబ్బంది మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో పట్టుబడ్డ 8ఎర్రచందనం దుంగలు..



**▶▶ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు...**

**▶▶కారు స్వాధీనం..**

**తిరుపతి, నేటిధాత్రి:**
మామండూరు వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో ఎనిమిది ఎర్రచందనం దుంగలను పట్టుబడగా, వాటిని రవాణా చేస్తున్న ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసి, కారును టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి వినోద్ కుమార్, ఎఆర్ఎస్ఐ ఎన్. ఈశ్వరరెడ్డి టీమ్ సోమవారం నుంచి మామండూరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. మంగళవారం ఉదయం రైల్వే కోడూరు-రేణిగుంట రోడ్డులో ప్రకృతి బాట వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఉదయం 7గంటల సమయంలో వేగంగా వచ్చిన ఒక కారు టాస్క్ ఫోర్సు పోలీసులను చూసి కొద్ది దూరంలో ఆపేశారు. అనుమానం వచ్చిన టాస్క్ ఫోర్సు సిబ్బంది కారును సమీపించారు. దీంతో కారులోని ఇద్దరు వ్యక్తులు పారిపోడానికి ప్రయత్నించారు. వెంబడించిన సిబ్బంది వారిని పట్టుకోగలిగారు. కారులో తనిఖీ చేయగా అందులో 8ఎర్రచందనం దుంగలు కనిపించాయి. దీంతో స్మగ్లర్లను అరెస్టు చేసి, దుంగలు, కారుతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ.శ్రీనివాసరెడ్డి, ఎసిఎఫ్ జె.శ్రీనివాస్ వారిని విచారించారు. ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


తల్లిలాంటి నా గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్నికల్లో పోటీచేస్తున్నాను.
ప్రజలందరూ నాపై నమ్మకాన్ని పెట్టి గెలిపించండి
రాజకీయ పాలకుడిగా కాదు మీ సేవకురాలుగా ,
గ్రామ భవిష్యత్తే లక్ష్యంగా అభివృద్ధి చేస్తాను.
Pay back to the village
మంచి సర్పంచ్‌ని ఎన్నుకుందాం..చదువుకున్న వ్యక్తి
జక్కి అనిత-శ్రీకాంత్‌ను గెలిపించుకుందాం
1. ఆధ్యాత్మిక అభివృద్ధి కమిటీ:
1. గ్రామంలో బొడ్రాయి పునర్నిర్మాణం స్థాపన కార్యక్రమం
2. గ్రామానికి ప్రధాన ద్వారకం ఏర్పాటు
3. పోచమ్మ గుడి , మైసమ్మ , గ్రామ దేవతల ఆలయాలు మరియు గ్రామంలోని ఆలయాల పునర్నిర్మాణం మరియు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం
4. గ్రామంలో బతుకమ్మ పండుగ ప్రాంగణంలో బతుకమ్మ విగ్రహాలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం
5. గణపతి, దుర్గాదేవి నవరాత్రులు అయ్యప్ప ఆంజనేయ మాలధారులకు గ్రామపంచాయతీ తరుపున ప్రత్యేక వసతులు కల్పించడం క్రిస్మస్ రంజాన్ పండుగలు ప్రోత్సాహక సహకారాన్ని అందించడం
2. విద్యాభివృద్ధి కమిటీ :
1. గ్రామలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం
2. నల్లబెల్లి గ్రామానికి విద్యానగర్ పేరును మళ్లీ ప్రతిబింబించేలా గ్రామ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడం
3. నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ విద్యను అందించే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు కొరకై , అంగన్వాడి పాఠశాలలు ఇంటిగ్రేట్ చేయడం
4.కమిటీ తరపున విద్యావాలంటీర్లను ఏర్పాటు చేయడం
5. గురుకులాలు నవోదయ సైనిక్ పాఠశాలకు ప్రవేశం కొరకు ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి అర్హత పరీక్షలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడం
3. ప్రజా ఆరోగ్య వైద్య కమిటీ :
1. గ్రామ ప్రజల ఆరోగ్యం కొరకు గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం
2. గ్రామ ప్రజలకు ప్రతి నెల ఉచితంగా మెగా వైద్య శిబిరాలకు ఏర్పాటు చేయడం
3. యువత ఆరోగ్యం కోసం గ్రామంలో హనుమాన్ (ఓపెన్ జిమ్) వ్యాయామశాలను ఏర్పాటు చేసి అన్ని రకాల వసతులు కల్పించడం
4. గ్రామంలో పాఠశాల విద్యార్థులకు, యువతకు క్రీడలకు ప్రోత్సాహం అందిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించడం
5. జీవన సరళిలో మార్పు కొరకై వ్యాయామం యోగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం
4. ఆదర్శ గ్రామం, ప్రజా సంక్షేమ కమిటీ :
1. గ్రామ అభివృద్ధి కొరకు గ్రామాన్ని దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడం కొరకు గ్రామంలో నీటి వసతి, మంచి నీరు సరఫరా, సిసి రోడ్ల నిర్మాణం, సైడ్ కాలువల డ్రైనేజీ నిర్మాణం
2. నల్లబెల్లి గ్రామం నుండి బస్ సౌకర్యాన్ని పర్వతగిరి, వర్ధన్నపేట వరకు కల్పించడం
3. గ్రామంలో స్వచ్ఛత మరియు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాన్ని స్వచ్ఛత గ్రామంగా తీర్చిదిద్దడం
4. గ్రామంలో మొక్కల పెంపకం ,పచ్చదనం, చిల్డ్రన్స్ పార్కులను ఏర్పాటు చేయడం
4. మహిళా సాధికారత కొరకై మహిళా అభివృద్ధి స్వయం ఉపాధి వ్యాపారాల స్థాపితం కొరకు మహిళా సంఘాలకు పూర్తి స్వేచ్ఛను కల్పిస్తూ గ్రామపంచాయతీ ద్వారా అత్యధిక ప్రోత్సాహకాన్ని అందించి మహిళా సంఘాలను అభివృద్ధి చేయడం
5. వ్యవసాయ అభివృద్ధి కమిటీ:
1. గ్రామంలో రైతును రాజు చేయడం కొరకు వ్యవసాయ అధారిత అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం
2. సాధ్యమైనంత మేరకు ప్రస్తుతం ఉన్నటువంటి కోతుల సమస్యకు శాశ్వత పరిష్కరించడం
3. గ్రామ చెరువు కట్ట సుందరీకరణ కొరకు గ్రామ మినీ బండ్ కొరకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేయడం
4. గ్రామ చెరువు నీటిపారుదల కొరుకు కాలువలను సక్రమంగా రైతు పొలాలకు నీరు అందేలా నిరంతరం పర్యవేక్షించడం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించడం
5. గ్రామంలోని కుంటలను అభివృద్ధి చేసి నీటి సంరక్షణ జలాల కొరకు కుంటలను పూడికతీత కార్యక్రమాలను చేయడం
పెంఛన్ కు అర్హులైన వారందరికి పెన్షన్ ఇప్పించడం
అభయహస్తం
6. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను నూరు శాతం అమలు చేయడం:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి కుటుంబానికి అందేలా చూడడం అదే విధంగా ప్రభుత్వం ద్వారా అందించే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కార్పోరేషన్ ద్వారా లోన్లను నిజమైనా అర్హులకు అందించడం
కేంద్ర ప్రభుత్వ నుండి రావలసినటువంటి నిధులను ప్రభుత్వ పథకాలను 100 వినియోగించుకొని రావటం కోసం అన్ని అధికార కార్యలయాలకు తీర్మానాల ద్వారా గ్రామ అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులకు పంచాయతీ తరపున ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూర్చే పథకాలను గ్రామంలో అమలు చేయడం
ఉంగరం
గుర్తుకు మీ అమూల్యమైన
ఓటు వేసి
గెలిపించగలరని
ప్రార్థన..
క్రమ.సం
1
నల్లబెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి
జక్కి అనిత శ్రీకాంత్ గారు
పోలింగ్ తేది: 11-12-2025
సమయం : ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1: 00 గంటల వరకు

# ఏటా "40 వేల కోట్లు" మాయం?











ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

●సివిల్ సప్లై శాఖలో మూడవ కంటికి తెలియని "వేలకోట్ల" కుంభకోణం?

●"మంత్రి" కే కాదు "కమీష్ నర్" కి కూడా తెలియని వ్యవ్హారం?

●"మంత్రిగారు" తక్షణమే "సిబిఐ ఎంక్వైరీ" తోపాటు "స్పెషల్ ఆడిట్" జరిపించాలి



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## ట్రాన్స్పోర్ట్ ట్రక్ షీట్లు...సివిల్ సమ్మెకి తూట్లు?

## ట్రాన్స్పోర్ట్ ట్రక్ షీట్లు కట్.. "వేలకోట్లు" ఫట్!



### లారీలు లేని, రాని లెక్కలు రాసేయ్ కాంట్రాక్టర్ లకు పంచెయ్?

- కమీషన్లే కోట్లు వస్తున్నపుడు అధికారులకు జీతాలేంత?
- 80 శాతం వడ్లు ట్రాక్టర్ల ద్వారానే ట్రాన్స్పోర్ట్ జరుగుతాయి?
- ఏటా "40వేలకోట్ల" కు పైగా ప్రభుత్వ సొమ్ము మాయం?
- ఇదంతా కంటికి కనిపించని అవినీతి బాగోతం?

- సివిల్ సప్లై శాఖలో మూడవ కంటికి తెలియని "వేలకోట్ల" కుంభకోణం?
- అవినీతికి పాల్పడ్డ అధికారులను, కాంట్రాక్టర్లను కటకటాల పాలు చేసి అవినీతి సొమ్ము కక్కించాలి.
- ట్రాన్స్పోర్ట్ ట్రక్ షీట్లు కట్ చెయ్ వేలకోట్లు దోచేయ్?
- కాంట్రాక్టర్ల తో చేతులు కలిపేయ్ "ట్రాన్స్పోర్ట్ ట్రక్ షీట్లు" కట్ చెయ్?
- కమీషన్ పట్టేయ్... కోట్లు వెనకేయ్?
- సివిల్ సప్లై అధికారుల అవినీతికి రాచ మార్గం.
- మూడో కంటికి తెలియని అతిపెద్ద కుంభకోణం?
- జీవిత కాల సంపాదన ఏడాది లో సంపాదిస్తున్న అధికారులు?
- కాంట్రాక్టర్ లకు కోట్లు దోచిపెడుతున్నారు?
- లారీలు వచ్చింది లేదు.. వడ్లు లోడ్ చేసింది లేదు?
- లారీల ద్వారానే ట్రాన్స్పోర్ట్ అయినట్లు "ట్రక్ షీట్లు" కట్ చేస్తారు?
- దొంగలు దొంగలు కోట్లు పంచుకుంటారు?
- తెలంగాణా మొత్తం మీద "ట్రక్ షీట్ల" కుంభకోణం?
- ఇదంతా కంటికి కనిపించని అవినీతి బాగోతం?
- ఒక్క క్వింటాల్ కు 40 రూపాయలు రైతుకు "ట్రాన్స్పోట్" ఖర్చు ఇవ్వాలి?
- ఏ ఒక్క రైతుకు "ట్రాన్స్పోర్ట్" ఖర్చు ఇవ్వరు?
- "ట్రాన్స్పోర్ట్ ట్రక్ షీట్లు" మాత్రం అధికారులు కట్ చేస్తారు?కాంట్రాక్టర్లకు చెల్లిస్తుంటారు?
- అధికారులు, కాంట్రాకర్లు పంచుకతింటున్నారు?
- ప్రభుత్వం స్పందించి ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాలి?
- ఇంత కాలం దోచుకుతిన్నది కక్కించాలి?

**హైదరాబాద్, నేటిధాత్రి:**

కంటికి కనిపించని అవినీతి కొండంత వుంటుందంటే మీరు నమ్మగలరా? అలాంటి అవినీతి సివిల్ సప్లై శాఖకే సాధ్యమంటే నమ్ముతారా? అవును నమ్మాలి! అలాంటి లీలలు వుండేది ఒక్క సివిల్ సప్లయ్ శాఖలోనే వుంటాయి. ఏనుగంత అవినీతి వున్నా, ఎలుక కనిపించే అవినీతి అయినా రెండూ కొండను మించేంత అవినీతికి ఆలవాలమే! సివిల్ సప్లయ్‌లో జరిగే అవినీతి ఒక్క రకం కాదు. పలు రకాలు. అందులో ట్రాన్స్ పోర్టు ట్రక్ షీట్లు అంటే అందరం విస్తుపోవాల్సిందే. వినడానికి చాలా చిన్నగా కనిపిస్తుందతి. కాఇన మిగతా అవినీతి రకాలలో ఇదే అతి పెద్దది. దీనిని బైటకు కనిపించనంత గోప్యంగా జరుపుతుంటారు. సహజంగా సివిల్ సప్లయ్‌లో కొనుగోలు, అమ్మకాలు, మిల్లులు, వడ్లు కేటాయింపులు, బియ్యం తరలపింపులు అనేవి చెప్పుకుంటాం. కాని వాటన్నింటికీ తలదన్నే అవినీతి ట్రక్ షీట్ల కుంభకోణం. దీనిపై ఎవరూ దృష్టిపెట్టరు. కేవలం ఇది సివిల్ సప్లయ్ అధికారులకు మాత్రమే తెలిసిన అవినీతి. అందుకే ఎవరూ పట్టించుకోరు. ప్రభుత్వం దాకా ఈ అవినీతి విషయం చేరదు. పుటుక్కున పుట్టి, పుటుక్కున మాయమైపోయే లాంటి పెద్ద అనకొండ లాంటి అవినీతి. కాని కంటికి ఎక్కడా కనిపించదు. ఆ లెక్కలు ఎవరూ పట్టించుకోరు. ఆ ఫైల్స్ ఎక్కడా దాచి పెట్టరు. దానిపై ఎవరూ మానిటరింగ్ చేయరు. అసలు ఆ లెక్కలనే ఉన్నత స్థాయి అదికారులు పట్టించుకోరు. ఇందులో జరిగే బాగోతం పెద్దల దాక వెళ్లదు. అందుకే సివిల్ సప్లయ్‌శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు గుట్టుచప్పుడు కాకుండా కోట్లాది రూపాయలు గుటుక్కున మింగేస్తారు. లెక్కలు మాయం చేస్తారు. కనీసం కాగితం మీద కూడా లెక్కలు లేకుండా తుడిచేస్తారు. ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు తూట్లు పెడుతున్నారు. తతంగం చిన్నదిగా కనిపిస్తుంది. కాని దుర్మార్గం పెద్దది. అవినీతి వేల కోట్లులో వుంటుంది. సహజంగా రైతులు తమ వడ్లను కల్లాల నుంచి నేరుగా ఐకేపి సెంటర్లకు తరలిస్తుంటారు. అక్కడి నుంచి నేరుగా కాంట్రాక్టర్లు ఆ వడ్లను మిల్లులకు చేర్చుతుంటారు. అలా ఐకేపి సెంటర్లకు తెచ్చే రైతుల్లో ఎక్కువ శాతం నేరుగా ట్రాక్టర్లలో మిల్లులకు చేర వేస్తుంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వడ్లు లారీలలోనే మిల్లులకు తరలించాలి. లేకుంటే మార్కెట్ యార్డులకు తరలించాలి. అక్కడి నుంచి మిల్లులకు చేర్చాలి. ఇది ప్రాసెస్. అలా తలించిన వడ్లకు కూడా రైతులకు ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టు ఖర్చు చెల్లిస్తుంది. ఈ విషయం రైతులకు కూడా తెలుసు. బస్తాకు రూ.40 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే మన పంట కాలాలో వచ్చిన మార్పుల మూలంగా పంట చేతికొచ్చే సమయానికి వానలు కురవడం పరిపాటిగా మారింది. గతంలో రైతులకు ఈ ఇబ్బంది వుండేది కాదు. ఎందుకంటే గతంలో తెలంగాణలో రెండు పంటలు పండడం గగనమైపోయేది. ఇప్పుడు రెండు, మూడు పంటలు కూడా పండిస్తున్నారు. దాంతో పంట చేతికొచ్చే సమయంలో కూడా అయితే వడగండ్లు లేకుంటే, తుఫానుల కారణంగా చేతికొచ్చిన పంట తడిసిపోయే పరిస్దితులు ఎక్కువౌతున్నాయి. అందుకే రైతులు పంటను నేరుగా మిల్లులకు తరలించే ఏర్పాట్లు స్వయంగా చేసుకుంటారు. కాని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆ తరలింపులకు కూడా ఖర్చును ప్రభుత్వం చెల్లిస్తోంది. ఇదే సివిల్ సప్లై అధికారులకు, కాంట్రాక్టర్లకు వరంగా మారింది. కోట్ల రూపాయల వర్షం కురిపిస్తోంది. రైతులకు మొండిచేయి మిగులుతోంది. దాన్యం తడిస్తే మొదటికే మోసం వస్తుందన్న ఆలోచనతో రైతులు తమ పంటను మార్కెట్‌కు, ఐకేసి సెంటర్లకంటే మిల్లులకు తరలించడం మేలనుకుంటారు. ఇదే సివిల్ సప్లై అధికారుకుల, కాంట్రాక్టర్లు కోట్లు జేబులో వేసుకునే వెసులుబాటు కలుగుతోంది. అలా ఐకేపి సెంటర్లు, మార్కెట్ యార్డుల నుంచి మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలకు ట్రాన్స్‌పోర్టు ట్రక్ షీట్లు అధికారులు కట్ చేస్తుంటారు. మరీ విచిత్రమేమిటంటే మార్కెట్‌కు, ఐకేపి సెంటర్లకు వడ్లు రాకముందే కాంట్రాక్టర్లకు సివిల్ సప్లయ్ అధికారులు ముందే ట్రక్ షీట్లు ఇవ్వడం కూడా జరుగుతోంది. అలా వచ్చేసొమ్ము చిన్నా చితక కాదు. రాష్ట్ర వ్యాప్తంగా చూసుకుంటే సుమారు 40వేల రూపాయలౌతుంది. ఇదంతా నేరుగా ప్రభుత్వ ఖజానాకు కన్నం పెట్టడమే అవుతుంది. ఇలా జారీ చేసిన ట్రక్ షీట్ల సొమ్ము నుంచి అధికారులు సుమారు 25శాతానికి పైగా లంచాలు తీసుకుంటారు. నిజానికి ఆ వడ్లను రైతులే తమ సొంత ఖర్చులతో తరలిస్తుంటారు. కాని అదికారులు ఆ వడ్లను లారీల ద్వారా మిల్లులకు తరలించినట్లు లెక్కలు రాస్తారు. కాంట్రాక్టర్లకు ట్రక్ షీట్లు కట్ చేస్తారు. ఈ ట్రక్ షీట్లు రైతుల పేరుమీద కట్ చేయాలి. నేరుగా రైతులకు చెల్లించాలి. కాని తెలంగాణలో ఏ ఒక్క రైతు కూడా తమకు ట్రాన్స్‌పోర్టు ఖర్చు కాంట్రాక్టర్లు చెల్లించినట్లు చెప్పలేరు. వారికి రూపాయి కూడా అందదు. ఐకేసి సెంటర్ల నుంచి ఫలాన నెంబరు లారీతో వడ్లు తరలించినట్లు లెక్కలు రాసేస్తారు. బిల్లులు తయారు చేస్తారు. కాని అదంతా అవాస్తవం. అవన్నీ తప్పుడు లెక్కలే? ఏ సమయంలో వడ్లకు తరలింపుకు వినియోగించినట్లు రాస్తున్న లారీ ఆ సమయంలో ఎక్కడుందో అనేది ట్రాక్ చేస్తే అసలు బండారం అంతా బైట పడుతుంది. అదికారుల అవినీతి బాగోతం అంతా తేలుతుంది. లారీలు లేని, రాని వాటికి కూడా బిల్లులు తీసుకుంటూ ప్రభుత్వానికి కన్నం పెడుతున్న కాంట్రాక్టర్ల తిక్క కుదురుతుంది. ఇలా కొన్ని సంవత్సరాలుగా ఈ అవినీతి బాగోతం జరుగుతోంది. కాని దీని గురించి ఎవరూ పట్టించుకోరు. ఇలా కూడా కాంట్రాక్టర్లు, సివిల్ సప్లయ్ అధికారులు ప్రభుత్వ సొమ్ము లూటీ చేస్తున్నారని కూడా ఎవరూ ఊహించరు. ప్రబుత్వం మాత్రం ఇలా ట్రాన్స్‌పోర్టు చార్జీలను రైతులకు అందిస్తున్నామనే అనుకుంటుంది. అధికారుల పంపిన రిపోర్టులను నమ్మి నిధులు విడుదల చేస్తోంది. ఇంత జరుగుతున్నా ఏ ఉన్నతాధికారి దృష్టికి ఈ దోపడీ గురించి సమాచారం వెళ్లదు. అధికారులకుఅత్యంత సన్నిహితులైన కొంత మంది మిల్లర్లే కాంట్రాక్టర్ అవతారం ఎత్తుతారు? ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ మిల్లర్ కాంట్రాక్టర్‌గా వుండకూడదు. కాని శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయలన్నట్లు, మిల్లర్లు తమ బంధువులు, సన్నిహితుల పేరు మీద కాంట్రాక్టర్ అవతారం ఎత్తుతారు. ట్రాన్స్‌పోర్టు ఖర్చును మొత్తం మింగేస్తున్నారు. అదికారులకు కమీషన్లు ఇచ్చి, సొమ్మును దిగమింగుతున్నారు. పైకి ఏ మాత్రం కనిపించని ఈ అవినీతి అనేది ఏటా వేల కోట్ల రూపాయలు అనేది నేటిధాత్రి పరిశోధనలో తేలింది. నేటిధాత్రి లోతైన పరిశోధన సాగించింది. రైతుల నుంచి వివరాలు సేకరించింది. అయితే రైతులు క్వింటాలుకు కేవలం రూ.12 రూపాయలే కదా? అనుకుంటారు. వారికి కూడా ప్రభుత్వం రూ.40 ఇస్తుందన్న సంగతి ఏ ఒక్క రైతుకు తెలియదు. ఆ 12 రూపాయల కోసం పది పదిహేను రోజులు బ్యాంకుల చుట్టూ ఏం తిరుగుతామని నిర్లక్ష్యం చేస్తారు. అలా వచ్చే సొమ్ము కోసం కాళ్లరిగేలా తిరగడం ఎందుకు అనుకుంటారు. తెలంగాణలో సుమారు 64లక్షల మంది రైతులున్నారు. అలా రైతులందరూ ఒకేలా ఆలోచిస్తారు. అనుకుంటారు. ఇదే సివిల్ సప్లయ్‌శాఖ అవినీతి అధికారులకు, కాంట్రాక్టర్లకు కోట్లు కురిపిస్తోంది. ఒక వేళ ఎక్కడైనా రైతులకు ఇచ్చినా కేవలం రూ.8 నుంచి రూ.12 కంటే ఎక్కువ ఇవ్వరు అనేది కూడా నేటిధాత్రి పరిశోధనలో తేలింది. అటు రైతులను, ఇటు ప్రభుత్వాన్ని నిండా ముంచుతున్న ఈ ట్రక్ షీట్ల దందాపై ప్రభుత్వం దృష్టిపెడితే వేల కోట్ల రూపాయలు వృధా కావు. ఒక వేళ ఆ సొమ్ము రైతులకు చెందేలా చేసినా ఫరవాలేదు. కాని మధ్యలో దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు కోట్లు పంచుకుంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా కంటికి కనిపించని, చేతికి లెక్క తెలియని, వేలాది కోట్లు అవితీని పరుల చేతుల్లోకి అప్పనంగా వెళ్లిపోతున్నాయి. ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టిపెట్టాలని రైతులు కోరుతున్నారు.

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999